sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages

**New Syllabus**

**21T(A)**

# SOCIAL STUDIES, Paper - I

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2.45 Hours]** **[Maximum Marks : 40**

**సూచనలు :**

1. మీకివ్వబడిన **2** గం॥ **45** ని॥ల సమయంలో **15** ని॥ల సమయం ప్రశ్నాపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకిచ్చిన జవాబు పత్రంలో **'Part-A'** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. **భారతదేశ** పటమును **'Part-A** జవాబు పత్రానికి జత చేయాలి.

---

## Part - A

***Time : 2.15 Hours*** ***Marks : 35***

**సూచనలు :**

1. **Part - A** లో మూడు సెక్షన్లు **I, II, III** ఉన్నాయి. **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. సెక్షన్ - III లో ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal choice) కలదు.

### సెక్షన్ - I

*7×1=7* మార్కులు

**సూచనలు :**

*(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానం రాయండి.

**1.** హిమాలయాలలోని వేసవి విడుదులకు ఉదాహరణలివ్వండి.

**2.** మహారాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ గ్రామ ఎంపికకు పెట్టిన షరతులు ఏవి?

**3.** శ్రామిక జనాభా అని ఎవరిని పిలుస్తారు?



sakshieducation.com

sakshieducation.com



✱ కింది పట్టికను పరిశీలించి 4, 5, 6, 7 ప్రశ్నలకు జవాబులు రాయండి.

**మానవాభివృద్ధి సూచిక**

| దేశం | హెచ్.డి.ఐ. ర్యాంకింగ్ (2012) | సగటు జీవితకాలం (2012 - సం॥లు) | సగటు విద్యాకాలం |
|---|---|---|---|
| నార్వే | 1 | 81.3 | 12.6 |
| అమెరికా | 3 | 78.7 | 13.3 |
| శ్రీలంక | 92 | 75.1 | 9.3 |
| చైనా | 101 | 73.7 | 7.5 |
| భారత్ | 136 | 65.8 | 4.4 |
| బంగ్లాదేశ్ | 146 | 69.2 | 4.8 |
| పాకిస్తాన్ | 146 | 65.7 | 4.9 |
| ప్రపంచ సగటు | – | 70.1 | 7.5 |

4. సగటు విద్యాకాలం ఎక్కువగా ఉన్న రెండు దేశాలు ఏవి?

5. భారత్ కంటే మెరుగైన ర్యాంకింగ్ ఉన్న రెండు ఆసియా దేశాలు ఏవి?

6. ప్రపంచ సగటు జీవితకాలం కంటే వెనుకబడిన దేశాలు ఏవి?

7. భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లలో సగటు విద్యాకాలం తక్కువగా ఉండడానికి కారణాలేవి?

## సెక్షన్ – II

*6×2=12* మార్కులు

**సూచనలు :**

(i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు 4–5 వాక్యాలలో సమాధానం రాయండి.

8. ఉత్పత్తి కారకాలను పేర్కొనండి.

9. పుట్టుక ఆధారంగా మన దేశ నదీజల వ్యవస్థను వర్గీకరించండి.



sakshieducation.com

sakshieducation.com



10. క్రింది 'పై' చార్ట్‌ను పరిశీలించి, విశ్లేషిస్తూ రాయండి.




***2011-12 సం॥లో మూడు రంగాలలో ఉపాధి వాటా***

11. తెలంగాణ రాష్ట్రం అవుట్‌లైన్ పటము గీయండి.

12. 'వలసల నివారణ' పై ఒక కరపత్రం రూపొందించండి.

13. పర్యావరణ పరిరక్షణను గురించి ప్రజలను చైతన్య పరచడానికి రెండు నినాదాలు రాయండి.

## సెక్షన్ - III

*4×4=16* మార్కులు

**సూచనలు :**

(i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal choice) కలదు.

(iv) ప్రతి ప్రశ్నకు 8–10 వాక్యాలలో సమాధానం రాయండి.

14. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల మధ్య గల తేడాలేమిటి?

**లేదా**

బహుళజాతి కంపెనీల వలన కలుగు లాభ, నష్టాలు ఏవి?



P.T.O.

sakshieducation.com

sakshieducation.com



15. క్రింది పేరాను చదివి, మీ అభిప్రాయం రాయండి.

"వేగమైన ఆర్థిక అభివృద్ధి వల్ల అనేక రంగాలలో ఇప్పటికే మనం వ్యతిరేక పరిణామాలను చవి చూస్తున్నాం. భూగర్భ జలాలు, రసాయనిక పురుగు మందుల సమస్యలు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణలు. పర్యావరణంపై ఆధారపడి అనేక వేల సమూహాలు నివసిస్తున్నాయి. పర్యావరణాన్ని విధ్వంసం చెయ్యటమంటే ఈ సమూహాలను మట్టుపెట్టడమే."

**లేదా**

క్రింది పేరాను చదివి, మీ అభిప్రాయం రాయండి.

"భూగర్భజలాలే ప్రజలకు ప్రధానమైన నీటి వనరు. ఈ నీటిని అధికంగా తోడేస్తే దానితో సంబంధం ఉన్న ఇతర ప్రాంతాలు కూడా ప్రభావితం అవుతాయి. భవిష్యత్తు తరాలకు అందాల్సిన నీటి నిల్వలను ప్రభావితం చేస్తుంది కాబట్టి భూయజమానులు తమకు యిష్టమొచ్చినట్లు నీటిని తోడుకునే హక్కు లేదు. దీనిపై కొన్ని పరిమితులు ఉండాలి. భూమి యాజమాన్యానికీ, భూమిమీద బోరుబావుల నుంచి భూగర్భ జలాలను తోడటానికి మధ్య సంబంధం లేకుండా చేస్తే ఈ పరిమితులు ఆమోదయోగ్యంగా ఉంటాయి."

16. స్త్రీ, పురుష నిష్పత్తిలో స్త్రీ నిష్పత్తి తగ్గుతూ పోతే సమాజంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది?

**లేదా**

మీ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించండి.

17. మీకివ్వబడిన భారతదేశ పటములో క్రింది వానిని గుర్తించండి.

1. రాజస్థాన్
2. కృష్ణానది
3. $K_2$ శిఖరం
4. అండమాన్, నికోబార్ దీవులు

**లేదా**

1. పశ్చిమ బెంగాల్
2. గంగానది
3. నీలగిరి కొండలు
4. ఎవరెస్ట్ శిఖరం

---



sakshieducation.com